క్లుప్తంగా

శింగరకొండ దర్శిని



అద్దంకి: శుభకృత్ నామ సంవత్సరం .ఉత్తరాయణం పాల్గుణ మాసం విశాఖ నక్షత్రం షష్టి తిథి సందర్భంగా సోమవారం ప్రత్యేక పూజలు చేస్తారని దేవస్థాన ఏసీ సుభద్ర ఆదివారం తెలిపారు. ఉదయం 5గంటలకు సుప్రభాత సేవ, 5.30 గంటలకు బిందెతీర్థం. మధ్యాహ్నం 1.00 గంట నుంచి 1.30 గంట వరకు పంచ హారతుల పూజ నిర్వహిస్తారు. రాత్రి 7 గంటల నుంచి 7.45 గంటల వరకు జరిగే ప్రదోషకాలార్చన అనంతరం ఆలయం మూసివేస్తారు.

ముమ్మరంగా తనిఖీలు



వాహనాలు తనిఖీ చేస్తున్న అధికారులు

బల్లికురవ: ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా డబ్బు, మద్యం తరలిస్తే కేసులు నమోదుతో పాటు ఆయా వాహనాలను సీజ్ చేస్తామని ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి జీ సీతామహాలక్ష్మి హెచ్చరించారు. ఆదివారం సాయంత్రం బల్లికురవ-సంతమాగులూరు రోడ్‌లోని మల్లాయపాలెం, వేమవరం జంక్షన్‌లో పలు వాహనాలను ఆమె పోలీసుల సాయంతో తనిఖీ చేశారు. తనిఖీల్లో ఏఎస్సై సీ. బాలకృష్ణ పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ



దుప్పట్లు పంపిణీ చేస్తున్న దాత కుమార్

పర్చూరు: మండల పరిధిలోని నూతలపాడు గ్రామంలో ఆశ్రయ వృద్ధుల ఆశ్రమంలోని 25 మంది వృద్ధులకు ట్రయిఫెన్స్ ట్రస్ట్ చైర్మన్ బీసీ కుమార్ ఆదివారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు భవనం శ్రీనివాసరెడ్డి, జయలక్ష్మీ దాతకు కృతజ్ఞతలు తెలిపారు.

మార్షల్ ఆర్ట్స్‌లో విద్యార్థులకు పతకాలు



రమణను సత్కరిస్తున్న నిర్వాహకులు

చీరాల రూరల్: మార్షల్ ఆర్ట్స్ కరాటేలో చీరాల విద్యార్థులు వివిధ కేటగిరిల్లో పాల్గొని బంగారు, వెండి పతకాలు సాధించినట్లు 8వ బ్లాక్ బెల్ట్ డాన్, హాన్షి టీవీ రమణ తెలిపారు. జవహర్‌లాల్ నెహ్రూ మెమోరియల్ ఇంటర్ స్టేట్స్ ఇన్విటేషన్ పోటీలు ఆదివారం నిర్వహించారు. పోటీల్లో చీరాల, వేటపాలెం, పర్చూరుకు చెందిన తోట కాత్యాయని మార్షల్ ఆర్ట్స్ అకాడమీ డోజో విద్యార్థులు ఏ హనుమ ప్రసాద్, దేవన బాల సుబ్రహ్మణ్యం, ఎంఎల్ ప్రసాద్, లింగిశెట్టి చక్రిసాయి, తులసి, హేమవసంత్, కిష్టంశెట్టి దిగ్విజయ్, పవన్‌కళ్యాణ్‌లు తమ తమ కేటరిగిలలో పాల్గొని మంచి ప్రతిభ కనబరి గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడల్స్, మెమోంటోలు కైవసం చేసుకున్నారు. కార్యక్రమంలో సీనియర్ కరాటే మాస్టర్ బీ రాజు, షేక్ షకిల్, ఎంవీ రంగాచార్యులు పాల్గొన్నారు.

మహిళలకు చట్టాలపై అవగాహన అవసరం

చినగంజాం: మహిళలు చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలని ప్రముఖ న్యాయవాది బొర్రా రామకృష్ణ అన్నారు. అంతర్జాతీయ మహిళా దిన వారోత్సవాల్లో భాగంగా మండల న్యాయ సేవాదికార సంస్థ పర్చూరు ఆధ్వర్యంలో ఇంకొల్లు వైఎస్సార్ కేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సదస్సులో మాట్లాడారు. మహిళలు కోసం నూతనంగా వచ్చిన చట్టాలు గృహహింస, భ్రూణ హత్యలు, వరకట్న వేధింపులు వంటి చట్టాల గురించి తెలిపారు. కార్యక్రమంలో ఏపీఎం మోహనరావు, వైద్యాధికారి టీ అంజలి, పారాలీగల్ వలంటీర్ రవిచంద్ర, రావినూతల శ్రీనివాసరావు, రాఘవులు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న న్యాయవాది రామకృష్ణ

ప్రజల కోసం పుట్టిన వైఎస్సార్ సీపీ



కేక్ కట్‌చేస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జ్ కరణం వెంకటేష్



వృద్ధులకు పండ్లు పంపిణీ చేస్తున్న కార్పొరేషన్ చైర్మన్ సురేంద్ర

- పార్టీ అవిర్భావ దినోత్సవంలో కరణం వెంకటేష్

చీరాల/వేటపాలెం: పేద, బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం పుట్టిన పార్టీ వైఎస్సార్ సీపీ అని నియోజకవర్గ ఇన్‌చార్జ్ కరణం వెంకటేష్ అన్నారు. ఆదివారం రామకృష్ణపురంలోని క్యాంప్ కార్యాలయంలో పార్టీ అవిర్భావ దినోత్సవం ఘనంగా జరిపారు. దివంగత నేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలానే సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ చంద్రబాబు మాదిరిగా ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచి లాక్కున్న పార్టీ వైఎస్సార్ సీపీ కాదన్నారు. ప్రజల కోసం ఢిల్లీ పెద్దలను ఎదిరించి 16 నెలలు జైలు జీవితం గడిపి ప్రజల మధ్య పుట్టిన పార్టీ అన్నారు. 12 ఏళ్లల్లో ఎన్నో సవాళ్లను అధిగమించి ప్రజాబలంతో 151 సీట్లు గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి చరిత్ర సృష్టించిన పార్టీ అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్ని 95 శాతం పూర్తిచేసి ఎక్కైక సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. మన అందరి ధ్యేయం మరలా జగన్నను సీఎం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్‌పర్సన్ శిఖాకొల్లి రామసుబ్బులు, అర్బన్ ఫైనాన్స్ డైరక్టర్ గవిని శ్రీనివాసరావు, కౌన్సిలర్లు కంపా అరుణ్, కీర్తి వెంకట్రావ్, బత్తుల అనీల్, ఉల్లిపాయల సుబ్బయ్య, చీమకుర్తి బాలకృష్ణ, మల్లెల, రాజ్‌కుమార్, సల్లూరి అనిల్, నాదెండ్ల కోటేశ్వరరావు, వాసిమళ్ల వాసు తదితరులు పాల్గొన్నారు.

అత్యధిక ప్రజాదరణ కల్గిన పార్టీ..

దేశంలోనే అత్యధిక ప్రజాదరణ కలిగిఉన్న ప్రాంతీయ పార్టీల్లో వైఎస్సార్ సీపీ ఒకటని దేవాంగ కార్పొరేషన్ చైర్మన్ బీరక సురేంద్ర అన్నారు. మండల పరిధిలోని దేశాయిపేట పంచాయతీ నీలకంతాపురంలో గల అనాథ వృద్ధ శరణాలయంలో వైఎస్సార్ సీపీ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సురంద్ర ఆధ్వర్యంలో వృద్ధులకు పండ్లు, పాలు ఆదివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో విశ్రాంత ప్రిన్సిపాల్ సత్రం మల్లేశ్వరరావు, నాయకులు బండ్లబాబు, కొలు కుల శ్రీనివాసరావు, బీరక సురేష్, బట్టా శివ, పేరిశెట్ల హరిప్రసాద్, బుద్ది రవి, పన్నెం హరీష్, అంజిరెడ్డి పాల్గొన్నారు.



పర్చూరులో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఆమంచి, రవిబాబు

మధ్యవర్తుల ప్రమేయం లేకుండా పథకాలు..

- నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే ఆమంచి

పర్చూరు: మధ్యవర్తుల ప్రమేయం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ అన్నారు. ఆదివారం మండల కేంద్రం పర్చూరులోని నెహ్రూ కాలనీ నూతన వైఎస్సార్ సీపీ కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ వేడుకలకు ఆమంచి, నియోజకవర్గ పరిశీలకుడు చుండూరి రవిబాబు పాల్గొన్నారు. కార్యక్రమానికి మండల కన్వీనర్ కఠారి అప్పారావు అధ్యక్షత వహించారు. అంతకుముందు పార్టీ కార్యాలయంలో ఆమంచి పార్టీ జెండా ఎగురవేశారు. తర్వాత వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. ఆమంచి కృష్ణమోహన్, చుండూరి రవిబాబు కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఆమంచి మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యేను టీడీపీ ప్రలోభపెట్టి చేర్చుకోవడం చంద్రబాబు నీచ చరిత్రకు తార్కాణం అని విమర్శించారు. దేశంలో నిజాయితీ గలిగిన వ్యక్తి సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. సీఎం వైఎస్ జగన్ రూ.13 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు పెట్టించి, 352 అవగాహన ఒప్పందాలపై సంతాకాలు చేయడంతోపాటు, 20 రంగాల్లో సుమారు 6 లక్షల ఉద్యోగాల కల్పన కోసం కృషి చేస్తున్నారన్నారు. నియోజకవర్గ పరిశీలకుడు చుండూరి రవిబాబు మాట్లాడుతూ చంద్రబాబులాగా వెన్నుపోటు పొడిచిన పార్టీకాదు, కష్టపడి సాధించుకున్న పార్టీ వైఎస్సార్ సీపీ అని అన్నారు. అనంతరం జగనన్న బడుగు వికాసం పథక లబ్ధిదారుడికి మంజూరైనా కారును వారు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ మేకా ఆనందకుమారి, మార్టూరు మండల కన్వీనరు పఠాన్ కాలేషావలి, మాజీ జెడ్పీటీసీ కొల్లా సుభాష్‌బాబు, రైతు సంఘం నాయకులు వల్లభరెడ్డి సుబ్బారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ ముప్పాళ్ల రాఘవయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అద్దంకిలో కేక్ కట్‌చేస్తున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

వైఎస్సార్ సీపీతోనే రామరాజ్యం..

- శాప్‌నెట్ చైర్మన్ బాచిన కృష్ణచైతన్య

అద్దంకి/మేదరమెట్ల: రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ స్థాపనతో రామారాజ్యం వచ్చిందని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, వైఎస్సార్ సీపీ అద్దంకి నియోజకవర్గ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. వైఎస్సార్ సీపీ ఆవిర్భవించి 12 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పట్టణంలో సంబరాలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చైతన్య హాజరయ్యారు. తొలుత భవాని సెంటర్‌లో పట్టణ పార్టీ నాయకుడు కాకాని రాధాకృష్ణమూర్తి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరై వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కేక్ కట్‌చేసి అందరికీ పంచిపెట్టారు. తరువాత వైద్యశాలలో రోగులకు పాలు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ ప్రజలకు మంచి పాలన అందుతోందని, సంక్షేమ పథకాలు ఇంటికే చేరుతున్నాయని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎల్ ఎస్తేరమ్మ, పట్టణ పార్టీ నాయకుడు కాకాని రాధాకృష్ణమూర్తి, మండల పార్టీ నాయకుడు జ్యోతి హనుమంతరావు, పీడీసీసీ బ్యాంకు డైరక్టర్ స్వర్ణ సోని, వైస్ చైర్మన్ దేశు పద్మేశ్, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, వివిధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.



మేదరమెట్లలో కేక్ కట్‌చేస్తున్న సర్పంచ్ ఎలీశమ్మ

వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని కొరిశపాడు మండలంలోని మేదరమెట్ల పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ బొనిగల ఎలీశమ్మ ఆధ్వర్యంలో ఆవిర్భాం దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ మెంబర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధం

- సామగ్రితో తరలిన అధికారులు
- పటిష్ట బందోబస్తు చేసిన పోలీసులు

అద్దంకి/అద్దంకి రూరల్/మేదరమెట్ల/జే.పంగులూరు/బల్లికురవ: నేడు జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలను పకడ్బందీగా ప్రశాంతంగా నిర్వహించాలని బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు. ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల బందోబస్తు సిబ్బందితో ఆదివారం మాట్లాడారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఐదు మండలాల్లోని ఐదు బూతుల్లో ఎమ్మెల్సీ ఎన్నికలను సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు నిర్వహిస్తారని చెప్పారు. ఎన్నికల సందర్భంగా పట్టణంలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని, పోలింగ్ కేంద్రానికి 200 మీటర్ల దూరంలో ఎవరూ ఉండటానికి వీలు లేదని చెప్పారు. సమావేశంలో జిల్లా అడిషనల్ ఎస్పీ మహేశ్, సీఐ రోశయ్య, అద్దంకితోపాటు వివిధ స్టేషన్ల ఎస్సైలు, 200 మంది పోలీసులు ఉన్నారు.

☛ పంగులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ బూత్, బల్లికురవలోని పోలింగ్ బూత్‌లను బాపట్ల జిల్లా ఏఎస్పీ మహేశ్ సాయంత్రం పరిశీలించారు. ఓటర్లు స్వేచ్ఛగా నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని, పోలీసు బందోబస్తు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేసినట్లు ఏఎస్పీ వివరించారు. పరిశీలనలో ఎస్సై వీ వేమన, తహసీల్దార్ పీ సీతారత్నం, ఎంపీడీవో సీహెచ్ కృష్ణ, పంగులూరు ఎస్సై తిరుపతిరావు, తహసీల్దార్ పద్మావతి తదితరులు ఉన్నారు.

☛ నేడు జరగనున్న పట్టభద్రులు, ఎమ్మెల్సీ ఎన్నికలకు అద్దంకిలో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఏర్పాట్లను తహసీల్దార్, ఎన్నికల అధికారి జీవీ సుబ్బారెడ్డి, ఎస్సై ఆదిలక్ష్మీ పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లను పరిశీలించారు. పట్టభద్రుల ఎన్నిక కోసం 3 పోలింగ్ బూత్‌లు, ఎమ్మెల్సీ ఎన్నిక కోసం స్థానిక ప్రకాశం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఒక బూత్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండలంలో ఉపాధ్యాయుల ఓటర్లు 353 మంది, పట్టభద్రులు 3617 మంది ఓటు హక్కు వినియోగించుకోనున్నట్లు తెలిపారు. సంతమాగులూరు ఎంపీడీవో సాంబశివరావు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.



చీరాల: బ్యాలెట్ పేపర్లు సిద్ధం చేసుకుంటున్న పోలింగ్ అధికారులు

ఎన్నికల నిర్వహణకు పటిష్ట బందోబస్తు..

పర్చూరు/యద్దనపూడి/మార్టూరు/చినగంజాం/కారంచేడు: నేడు జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తల్లో భాగంగా పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేసినట్లు కారంచేడు ఎస్సై ఎం అనిత తెలిపారు.

☛ ఇంకొల్లులో ఎమ్మెల్సీ పోలింగ్ నిర్వాహణకు పటిష్ట బందోబస్తు నిర్వాహణ ఏర్పాట్లు చేసినట్లు సీఐ వీ సూర్యనారాయణ తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

☛ చినగంజాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్‌ను ఆదివారం సెక్టార్ ఆఫీసర్ వాణిశ్రీ సందర్శించి పరిశీలించారు. పోలింగ్ స్టేషన్ ఏర్పాట్లు, ఓటర్ల కోసం కల్పించిన సౌకర్యాలు, పోలింగ్ సామగ్రి ఏర్పాట్లు, సిబ్బంది నిర్వహిస్తున్న పనులను ఆమె పర్యవేక్షించారు. తహసీల్దార్ బ్రహ్మయ్య, ఈఓపీఆర్డీ కే స్వరూపరాణిలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి పరిశీలించారు.

ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకే పోలింగ్

చీరాల టౌన్/వేటపాలెం: గత కొన్ని రోజులుగా ముమ్మరంగా ప్రచారాలు, నాయకుల పర్యటనలతో హాట్ హాట్‌గా జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ తుది ఘట్టానికి చేరుకుంది. సోమవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరిగే పోలింగ్‌కు అధికారులు అన్నీ ఏర్పాట్లు సిద్ధం చేశారు. ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలకు రెవెన్యూ డివిజన్ పరిధిలోని 13 మండలాల్లో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఎన్నికల సామగ్రిని పీవోలకు పంపిణీ చేశారు. అనంతరం వారికి కేటాయించిన గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సుల్లో తరలివెళ్లారు.

☛ వేటపాలెం మండల పరిషత్ కార్యాలయాల ప్రాంగణంలోని ఎస్సీ గురుకుల పాఠశాల, ఎస్టీ గురుకుల పాఠశాల, రైతు భరోసా కేంద్రాల్లో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. మొత్తం నాలుగు బూతుల్లో పట్టభద్రులు ఓటర్లు 2,676 మంది కాగా టీచర్లు ఓటర్లు 248 మంది తమ ఓటు హక్కును వినిమోగించుకోనున్నారు.



అద్దంకిలో ఎన్నికల సామగ్రితో చేరుకున్న అధికారులు



బల్లికురవ: పోలింగ్ బూత్‌ను పరిశీలిస్తున్న ఏఎస్పీ



సిబ్బందిని అప్రమత్తం చేస్తున్న ఇంకొల్లు ఎస్సై రసూల్



చీరాలలో విధులు నిర్వహిస్తున్న పోలింగ్ అధికారులు



పంగులూరులో పోలింగ్ బూత్‌ను పరిశీలిస్తున్న అడిషినల్ ఎస్పీ



చినగంజాం: ఏర్పాట్లను పరిశీలిస్తున్న రెవెన్యూ సిబ్బంది

అమ్మవారికి పూజలు చేసిన ఆమంచి, చైతన్య



పూజల్లో పాల్గొన్న ఆమంచి

పర్చూరు: మండల పరిధిలోని నూతలపాడు గ్రామంలో కోదండ రామ స్వామి దేవస్థాన మూడో వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ, ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ హాజరై ప్రత్యేక పూజలను శనివారం రాత్రి నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ జువ్వా శివరాంప్రసాద్, నాయకులు ఉప్పలపాటి అనిల్, గ్రామసర్పంచ్ కాకర్లమూడి చిన్నయ్య, వణుకూరి శ్రీనివాసరెడ్డి, కంభంపాటి నరసింహారావు, చిమట ఆంజనేయులు, వి.కృష్ణారావు, ఏ.శ్రీనివాసరావు, చిమటా రామసుబ్బారావు, అడపా సుధాకర రెడ్డి, వణుకూరి బ్రహ్మరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బల్లికురవ: గ్రామం పాడిపంటలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్ వైఎస్సార్ సీపీ అద్దంకి నియోజకవర్గ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య ప్రార్థించారు. మండలంలోని ఎస్ఎల్‌గుడిపాడు గ్రామంలో నాగార్పమ్మ కొలుపులు ఆదివారంతో ముగిశాయి. ముగింపు వేడుకల్లో జరిగిన ప్రత్యేక పూజల్లో చైతన్య పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.



పూజ చేస్తున్న శాప్‌నెట్ చైర్మన్ చైతన్య

ప్రకటన

బాపట్ల జిల్లా, వేటపాలెం మండలం, పందిళ్ళపల్లి గ్రామ కాపురస్తుడు మరియు నా క్లయింటునూ అయిన శ్రీ పల్లపోలు వెంకటేశ్వర్లు గారి కుమారుడు పల్లపోలు శ్రీనివాసరావు గారు యిచ్చిన సంజాయిషీ మేరకు ఇందు మూలముగా యావన్మందికి తెలియచేయునది ఏమనగా..

ఈ క్రింది షెడ్యూలు ఆస్తిని ఆసోది అంజనీదేవి గారి వద్ద నుండి నా క్లయింటు విక్రయ కాంట్రాక్టు ద్వారా కొనియున్నాడనియూ, సదరు విషయమై హై కోర్టులో వ్యాజ్యము కూడా విచారణ ఉండియున్నదనియూ, నా క్లయింటుకు తప్ప వేరెవ్వరికీ ఈ క్రింది షెడ్యూలు ఆస్థి గురించి హక్కులు లేవనియూ, క్రింది షెడ్యూలు ఆస్తిని మోసపూరితముగా కొంతమంది ఇతరులకు విక్రయించుటకు ప్రయత్నములు చేయుచున్నారని నాక్లయింటుకు తెలియవచ్చినదనియూ, ఆ విధముగా క్రింది షెడ్యూలు ఆస్థి గురించి ఎవ్వరైననూ క్రయ విక్రయములు జరిపిననూ, అగ్రిమెంట్లుకాని, రిజిష్టర్లు గాని చేసిననూ అవి చట్టపరముగా చెల్లవనియూ, నాక్లయింటును బద్ధపరచజాలవనియూ, ఎవ్వరూకొనవద్దని బహిరంగముగా ఈ ప్రకటన ద్వారా తెలియచేయడమైనది.

షెడ్యూలు: ప్రకాశం జిల్లా, ప్రస్తుతము బాపట్ల జిల్లా, చీరాల సబ్‌డిస్ట్రిక్ట్, వేటపాలెం మండలం, పందిళ్ళపల్లి గ్రామ సర్వేనెం.47/10 లోని య.0.20 సెంట్ల ఖాళీ మెరక భూమి స్థలమునకు హద్దులు. **తూర్పు:** పల్లపోలు ఝాన్సీలక్ష్మిగారి స్థలము హద్దు. **దక్షిణం:** పిట్టు నాగేశ్వరరెడ్డి గారి స్థలము హద్దు. **పడమర:** పృథివి ప్రసాదు వగైరాల స్థలము హద్దు. **ఉత్తరం:** దొంక/పందిళ్ళమ్మ గుడి రోడ్డు హద్దు.

ఈ హద్దులులోని య.0.20 సెంట్లు మెరకభూమి స్థలముకు మామూలుగా రాకపోకలు అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో సహా. ఇట్లు:

చీరాల. పొగడదండ ఆదినారాయణ, B.Com, B.L., D.I.H.

తేది. 12-03-2023 న్యాయవాది, చీరాల. సెల్: 94402 35616

వృద్ధులకు పండ్లు పంపిణీ

పర్చూరు/చినగంజాం: వైఎస్సార్ సీపీ 13వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ ఆధ్వర్యంలో పర్చూరులోని నేతాజీ వద్దుల ఆశ్రమంలోని వద్దులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనరు కఠారి అప్పారావు, మాజీ జెడ్పీటీసీ కొల్లా సుభాష్‌బాబు, దేవరపల్లి ఉపసర్పంచ్ తోకల కృష్ణమోహన్, నియోజకవర్గ మహిళా కన్వీనర్ గోరంట్ల శివకుమారి, మండల మహిళా కన్వీనరు తులసీ నాగమణి, వైఎస్సార్‌సీపీ నాయకులు లంకా శివ, ఆకుల హేమంత్, అడపా సుధాకరరెడ్డి, జంగా అనీల్‌కుమార్, ఉప్పలపాటి అనీల్, ఒగ్గిశెట్టి శివనాగప్రసాద్, పర్చూరు ఉపసర్పంచ్ గాదె సురేష్, గొల్లపూడి సర్పంచ్ యర్రాకుల రామకృష్ణ, వేమన సాంబయ్య, నాయకులు పాల్గొన్నారు.

మండల కేంద్రమైన చినగంజాంలో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వాల్మీకి వృద్ధుల ఆశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వెంకట కృష్ణారెడ్డి, మార్కాపురం వెంకట రామారావు, వాటుపల్లి బలరాం, దానియేలు, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.



చినగంజాం: పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు



పర్చూరులో పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

స్త్రీ, పురుషులిద్దరిదీ సమాన పాత్ర



మాట్లాడుతున్న కవయిత్రి భువనేశ్వరి

అద్దంకి: సమాజంలో స్త్రీ, పురుషులిద్దరిదీ సమాన పాత్రేనని రాష్ట్ర ఔట్ సోర్సింగ్ కార్పొరేషన్ సభ్యురాలు కొల్లా భువనేశ్వరి అన్నారు. జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పట్టణంలోని కమలేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం రాత్రి సృజన సాహిత్య కవి సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. సమావేశానికి యనమంద్రు వరలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమీక్షలో పాలపర్తి జ్యోతిష్మతి రచించిన సుబ్బలక్ష్మి కథలు, కుందుర్తి స్వరాజ్య పద్మజ ఆకుపచ్చ నేల కోసం గురించి ప్రసగించారు. ఈ సందర్భంగా రచయిత కుందుర్తి పద్మజ కుటుంబంలో హాస్యాన్ని పండించే సుబ్బలక్ష్మి కథలను కాంతం కథలతో పోల్చారు. గుంటూరు ప్రాంతంలో జరిగిన స్వరాజ్యు ఉద్యమాన్ని స్వాతంత్ర్య ఉద్యమంలో అమ్మమ్మల పాత్రలను విశదీకరించే విధంగా ఆకుపచ్చ నేల కోసం రచన నవల ఉందని రచయిత్రి జ్యోతిష్మతి అన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఆర్జేడీయూ దేవపాలన, జీ దివాకరదత్తు, పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, నర్రా శ్రీలక్ష్మి, జ్యోతి చంద్రమౌళి, ఆర్‌వీ రాఘవరావు, చెన్నుపాటి రామాంజనేయులు, మస్తాన్, షేక్ మహ్మద్‌రఫీ, ఆంజాద్ బాషా, నాగయ్య, నాగిరెడ్డి, వీరయ్య, ఆర్టిస్ట్ బాలూ, ఎణ్ శంకరరెడ్డి, సాహిత్యవేత్తలు, సాహిత్యాభిమానులు పాల్గొన్నారు.